TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక: 48 ఎడిటర్: సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.11.09.2025 పేజీలు: 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## గాంధీ సరోవర్‌కు రక్షణ భూములు బదలాయించండి

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడిక్కడ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపట్టనున్నట్టు వివరించారు. ఈ రెండు నదుల సంగమ స్థలిలో గాంధీసర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడతామని, ఇందుకు అక్కడ ఉన్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్, ఘాట్లు, శాంతి విగ్రహం మ్యూజియం నిర్మిస్తామని వివరించారు. సమావేశం లో ఎంపీలు పోరిక బలరాం నాయక్, కడియం కావ్య, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయకర్త గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

అణచివేతపై ధిక్కార పతాక చిట్యాల ఐలమ్మ

అణచివేత.. దమనకాండపై పోరాడిన ధిక్కార పతాక చిట్యాల ఐలమ్మ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు




ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సీఎం రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80ఏండ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు. సమ్మక్క.. సారక్క – చిట్యాల ఐలమ్మల స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.

## విపత్తు నిధులివ్వండి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: అనుకోనివిపత్తు తో సర్వం కోల్పోయిన ప్రజలను ఆదుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రానికి వెంటనే నిధులు కేటాయించాలని సిఎం రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ లో భారీవర్షాల కారణంగా జరిగిన పంట,ఆస్తి నష్టంపై అధికారులు ఇచ్చిననివేదికను ఢిల్లీలో కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్‌కు అందచేశారు. అలాగే తెలంగాణ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావడానికి తా ము చేస్తున్న కృషికి మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో సుమారు 90 శాతంగాఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు సీఎం వివరించారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగిలిన పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21వేల కోట్ల వ్యయం అవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతోపాటు ఎఫ్ఆర్‌బిఎం పరిమితి నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు అప్పులు తీసుకు వచ్చిందని, వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. అంతకు ముందు పార్లమెంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.



ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్‌తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉన్నారు.

నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి : రీజనల్ రింగు రోడ్డుకు (నార్త్ పార్ట్) సంబంధించి 90 శాతంభూ సేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి ఆర్థిక క్యాబినెట్ అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. జాతీయ రహదారులు,రోడ్డు రవాణా శాఖ నిబంధనల డీపీఆర్‌కు అనుగుణంగా రీజినల్ రింగు రోడ్డు (సౌత్ పార్ట్)కు అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. రావిర్యాల, ఆమన్‌గల్ మన్ననూర్ రహదారిని నాలుగు వరుసల రహదారిగా నిర్మించాలని కోరారు.మన్ననూర్ శ్రీశైలం (ఎన్ హెచ్ 765) నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి గడ్కరీకి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్–మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిగా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రి గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## గద్దెల మార్పుపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం: మంత్రి సీతక్క

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: గద్దెల మార్పుపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండానే ఈ మార్పులు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. "మేడారం జాతర ఒక పవిత్రమైన ఉత్సవం. దానిని రాజకీయాలకు వేదికగా మార్చవద్దు. ఇది కేవలం భక్తితో చూడాల్సిన విషయం" అని ఆమె హితవు పలికారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన జాతరకు ఇప్పుడు సరైన ప్రాధాన్యత ఇస్తున్నామని, భక్తులు సంతోషంగా తమ మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా గద్దెల వద్దకు వచ్చి పరిస్థితిని సమీక్షించనున్నారని ఆమె వివరించారు. ఈ నెల 13న లేదా 14న



సీఎం మేడారం పర్యటనకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతరకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, భక్తుల భద్రత, సౌకర్యాలపై పూర్తి శ్రద్ధ పెట్టిందని సీతక్క చెప్పారు. జాతర నిర్వహణలో గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చూస్తున్నామని, ఇది రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా భావిస్తోందని ఆమె తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన తర్వాత ఈ పనుల వేగం మరింత పుంజుకుంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## సామాజిక తెలంగాణ సాధనే ధ్యేయం

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: సామాజిక తెలంగాణ సాధనే తమ ధ్యేయమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఈ ప్రక్రియలో కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తినే ఆదర్శంగా తీసుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం గొంగళి పురుగునైనా ముద్దు పెట్టుకుంటానని కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. తాము కూడా సామాజిక తెలంగాణ కోసం ఎంతటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొంటామన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సామాజిక తెలంగాణ కోసం లెఫ్ట్ వింగ్, రైట్ వింగ్ నాయకులు, మేధావులను కలుస్తామన్నారు. సమాజంలో అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుని తెలంగాణ సమాజాన్ని మరింత పటిష్టం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. మూడోసారి గెలిస్తే కేసీఆర్ సామాజిక తెలంగాణ చేసే వారని కవిత అన్నారు. ఆయన అజెండాను జాగృతి ద్వారా ముందుకు తీసుకెళ్తామన్నారు.

## ఆటల్లోను రానిస్తున్న మొగిలిపేట విద్యార్థి, విద్యార్థినిలు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 10, మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థులు ,చదువుతో పాటు ఆటల్లో ను రాణిస్తున్నారు. మండల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో జూనియర్ బాలబాలికలు, సీనియర్ బాల బాలికలు విభాగాల్లో మొత్తం నాలుగు ప్రథమ బహుమతులు సాధించారు. మా



పిల్లలు ఇలా రాణించడానికి ఉపాధ్యాయుల కృషి చాలా ఉందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు . ఉపాధ్యాయులతో పాటు విద్యార్థి విద్యార్థినిలను పై ఫోటోలో చూడొచ్చు

## నవజాత శిశు మరణాలపై సమీక్ష సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి



సమావేశంలో హాజరైన వైద్య అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : బుధవారం రోజున క్యాంప్ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇటీవల నమోదైన నవజాత శిశు మరణాలపై వివరాలు సేకరించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులు హాజరై నివేదికలు సమర్పించారు. ఈ సందర్భంగా ఐసీఎంఆర్ టీమ్ ఐసిఎంఆర్ సంకల్ప పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.జిల్లా కలెక్టర్ తల్లీ శిశు ఆరోగ్య సంరక్షణపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు "తగిన సమయానికి వైద్య సేవలు అందించడం, సక్రమమైన గర్భస్థ శిశు పర్యవేక్షణ, ప్రసూతి సేవల్లో నాణ్యత మెరుగుపర్చడం ద్వారా ఈ మరణాలను తగ్గించవచ్చు" అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనిసూచనలుచేశారు.జిల్లాలోఒక అంకెల శిశు మరణాలను సాధించేందుకు కార్యక్రమ అమలు పర్యవేక్షణను బలోపేతం చేయాలని , , "15 నుండి 10 కన్నా తక్కువకు శిశు మరణాలను తగ్గించేందుకు. దీని కోసం మరింత సమర్థవంతమైన వ్యూహాలు అవసరం" అని పేర్కొన్నారు.జిల్లాలో PM-JANMAN మొబైల్ యూనిట్లు, జనని వేటింగ్ రూమ్స్, నర్సులు - మిడ్‌వైఫ్స్‌కి ప్రత్యేక శిక్షణ, నిలోఫర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెంటరింగ్ ప్రోగ్రాం వంటి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు ఈ సమీక్షలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులతో పాటు ICMR టీమ్,adl dmho మనోహర్, SNCU నోడల్ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు cmrf వరం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.


అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 10: మేటుపల్లి..పేద ప్రజలకు ముఖ్య మంత్రి సహాయ నీది వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. బుధవారం పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మేటుపల్లి పట్టణ, మండలాల కు చెందిన లబ్ధిదారులు కు మంజూరైనా cmrf చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మేటుపల్లి పట్టణం, మండలం కు చెందిన 19 మందికి 7.33 లక్షలు విలువ గల చెక్కులను పంపిణి చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు పేద ప్రజలు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుండన్నారు.ఆసుపత్రి లో ఖర్చులు పలైన పేద ప్రజలకు cmrf చెక్కులు కొంత మేర ఆర్థికంగా అండగా



నిలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు నూతుల రవీందర్ రెడ్డి, జాఖీర్,లింగారెడ్డి, మహేందర్,భారత్, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు, MGNREGS చట్టం ప్రకారం, వరద ప్రభావిత భూముల పునరుద్ధరణకు అనుమతించబడిన పనుల్ని చేపట్టేందుకు పిఆర్ - ఆర్డి శాఖ ప్రత్యేక సూచనల మేరకు జిల్లా పాలనాధికారి రాజర్షి షా బుధవారం ఇసుక కాస్టింగ్ పై గూగుల్ మీట్ ద్వారా CEO ZP ,DRDO, DPO, MPDO, mpo, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి  కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు, MGNREGS చట్టం ప్రకారం, ఇటీవల 2025 ఆగస్టు–సెప్టెంబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా చోటు చేసుకున్న భారీ వర్షాలు, వరదల కారణంగా సాగుకు ఇబ్బంది కలిగిన  భూముల పునరుద్ధరణ కోసం అనుమతించబడిన పనులను చేపట్టేందుకు ప్రాథమిక చర్యలనేపథ్యంలో, ఇసుక కాస్టింగ్ , భూముల పునరుద్ధరణలో అనుసరించవలసిన మార్గదర్శకాలను అధికారులు సమగ్రంగా పాటించాలని సూచించారు., వరద ప్రభావిత రైతుల భూముల్లో బీడు/వ్యర్థ భూముల అభివృద్ధి, ఇసుక తొలగింపు, చదును చేయడం, ఆకృతి చేయడం వంటి పనులు MGNREGS కింద అనుమతించబడిన కార్యక్రమాలుగా చేపట్టాలన్నారు, వ్యవసాయ శాఖ ధృవీకరణతో లబ్ధిదారుల జాబితాలు, భూ వివరాలు, సర్వే నంబర్లు తగిన విధంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రీ–మెజర్‌మెంట్స్, సంయుక్త తనిఖీలు, గ్రామసభ ఆమోదాలు వంటి ప్రక్రియలు వేగవంతం చేయాలని తెలిపారు, రైతులు ఈ ఖరీఫ్ సీజన్‌కు సమయానికి సాగు ప్రారంభించేందుకు వీలుగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యకలాపాల అమలులో అర్హులైన రైతులకు మద్దతు ఇవ్వడం, భూమి ఉత్పాదకతను పునరుద్ధరించడం, జీవనోపాధి భద్రతను నిర్ధారించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు  వర్షభాదిత ప్రాంతాల్లో రైతులు మళ్లీ సాగు చేసుకునేలా సాంకేతికంగా  పరిపాలనా పరంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. వరదల కారణంగా ఇసుక మేటలతో నిండిపోయిన భూముల పునరుద్ధరణ లో అదిలాబాద్ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణంగా పలు మండలాల్లో పంట భూములు ఇసుకతో నిండిపోవడం, భూమి కోతకు గురవడం,  ఇసుక మేటలు ఏర్పడడం వంటి సమస్యలు చోటుచేసుకున్నాయి. రైతులకు కలిగిన నష్టాన్ని నివారించేందుకు, భూములను మళ్లీ సాగుకు అనుకూలంగా మార్చేందుకు ఇసుక ల్యాండ్ డెవలప్‌మెంట్ పనులు MGNREGS నిబంధనల ప్రకారం చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. అదిలాబాద్ రూరల్, భోరజ్, జైనత్, గుడిహత్నూర్, ఇచ్చోడ, సిరికొండ, నేరడిగొండ మండలాల్లో  పరిమాణాన్ని అంచనా వేయడానికి (ప్రీ మెజర్‌మెంట్స్) వ్యవసాయ అధికారితో పాటు MPDO, APO, EC , TA సంయుక్త తనిఖీని నిర్వహించాలని ఈ నెల 12 కా తేది నుండి  20 వ తేదీ వరకు ఉమ్మడి తనిఖీ పూర్తయిన తర్వాత, పంచాయతీ కార్యదర్శి ల్యాండ్ డెవలప్‌మెంట్ ఫార్మాట్‌ను పూరించాలన్నారు. దీని ఆధారంగా, టెక్నికల్ అసిస్టెంట్ అంచనాను సిద్ధం చేయడం జరుగుతుందని, MGNREG చట్టం ద్వారా నిర్దేశించబడిన విధంగా లబ్ధిదారుల వారీగా ప్రతిపాదిత పనులను సంబంధిత గ్రామసభలలో ఆమోదించి, పనులు చేపట్టాలని ఆన్నారు. ఈ గూగుల్ మీట్ లో సీఈఓ జితేందర్ రెడ్డి, drdo రవిందర్, సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు పర్యటన..జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు..అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..

మాజీ మంత్రివర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి  ఉమ్మడి జిల్లా నేతలతో కలిసి పాల్గొన్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి  ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు  బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాసరలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మంత్రి బాసరలో వరదల కారణంగా నష్టపోయిన ప్రాంతాలను సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు. అలాగే, బాసరలోని ఐఐటీని సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి  సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్సీ  దండే విఠల్, నిర్మల్ జిల్లా కలెక్టర్ శ అభిలాష అభినవ్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, ముధోల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నారాయణరావు పటేల్,ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, బైంసా మార్కెట్ కమిటీ ఛైర్మన్  ఆనందరావు పటేల్, మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బాసర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏమయికుంటలో జరిగిన ఋషీ పంచమి వేడుకల్లో పాల్గొన్న  బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్  ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్



మాట్లాడుతున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్



ఋషి పంచమి వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు అనిల్ జాదవ్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్

అమృత్ తెలంగాణ ఉట్నూర్ ప్రతినిధి : ఇంద్రవెల్లి మండలంలోని ఏమయికుంటలో జరిగిన మథుర సమాజ్ యొక్క కాలు బాబా ఋషి పంచమి వెడుకలకు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ కలిసి  బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సూరజ్ మహరాజ్  ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పంచమి వేడుకలకు వచ్చిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్  మథుర సమాజ్ సభ్యులు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్  ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్ నాయక్  మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ మథుర సమాజ్ సాంప్రదాయ దుస్తులతో నృత్యాలు చేశారు. వీరి వెంట మథుర సమాజ్ నాయకులు నానక్ సింగ్, ప్రతాప్, హరిచంద్, గులాబ్ సింగ్, భారత్, రాజేందర్, మెర్సింగ్, చందర్, మెర్బాన్ తదితరులు ఉన్నారు

# ఎన్ని ప్రభుత్వాలు మారిన బీసీల తలరాత మారడం లేదు

### ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు చేయాలి

### వర్ధంతి కార్యక్రమంలో అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



ఐలమ్మకు పూలమాల ఇస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఎన్ని ప్రభుత్వాలు మారిన...ఎన్ని పోరాటాలు చేసినా బీసీ కులాలోని ప్రజల బతుకులు మాత్రం మారడం లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. చాకలి అయిలమ్మ చూపిన తెగువను స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక రిమ్స్ ఆసుపత్రి వద్ద బుధవారం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, రజక సంఘం నాయకులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనాడు చాకలి ఐలమ్మ చూపిన తెగువ, పోరాటపటిమా తెలంగాణ యావత్ ప్రజానీకానికి, తెలంగాణ సాయిధ పోరాటానికి ఊపిరినిచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తమ తలరాతలు మారుతాయని రాష్ట్ర సాధన పోరాటంలో ముందు వరుసలో ఉన్న బీసీలు, ఎన్నో ప్రాణ త్యాగాలు చేశారని, కానీ రాష్ట్రం వచ్చిన బీసీ చేతి వృత్తి కులాలు కష్టాల్లోనే ఉన్నాయని అన్నారు. వర్ధంతి, జయంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడంతో పాటు తెలంగాణలోని 33 జిల్లాల్లో చాకలి ఐలమ్మ విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నాయకులు, రజక సంఘం నాయకులు, బిజెపి నేతలు పాల్గొన్నారు.. కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు చిక్కాల దత్తు సంతోష్. వినోద్ భరత్ భారతీయ జనతా పార్టీ నాయకులు ఆదినాథ్ లాలామున్న రఘుపతి సచిన్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

# బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి.



బాసర టెంపుల్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు



అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ అధికారులు శాలువాతో సత్కరించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తర్వాత ఆయన మహంకాళి అమ్మవారిని కూడా దర్శించుకున్నారు. అనంతరం మంత్రి జూపల్లి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులతో సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.190 కోట్ల వ్యయంతో బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో చర్చించి బాసర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాసరను ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న గోదావరి పుష్కరాల కోసం ఇప్పటికే పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖలతో సమన్వయం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై తాను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజనా దేవి, ఇతర అధికారులు,   పాల్గొన్నారు.

# తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ  వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన  బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిఖార్సుగా పోరాడిన వీరనారి ఐలమ్మ చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా జరిపిన ముఖ్యమంత్రి కేసీఆర్



చాకలి ఐలమ్మ కు నివాళులు అర్పిస్తున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్  : చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నెరడిగొండ మండలంలోని తేజపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్  ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విగ్రహ ఆవరణలో రజక సంఘం సభ్యులతో కలిసి మొక్కను నాటారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే రజక సంఘం సభ్యులు సన్మానించారు  ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ  ఉద్యమాలతో చాకలి ఐలమ్మ గా గుర్తింపు పొందారని, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశైలిగా పెరుపొందరన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారే చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు: ఎస్సై శేఖర్ రెడ్డి

శంకరపట్నం :అమృత్ తెలంగాణ:  జీవితం ఒక ప్రయాణం. ఇందులో సుఖాలు, సంతోషాలు ఉన్నట్లే, కష్టాలు, సవాళ్లు కూడా ఉంటాయి. ఆర్థిక సమస్యలు, ఆరోగ్య ఇబ్బందులు, ఒత్తిడి, ఒంటరితనం, కుటుంబ సభ్యుల ప్రేమకు దూరం కావడం ఇలాంటి కారణాల వల్ల కొందరు ఆత్మహత్య అనే తీవ్రమైన నిర్ణయం తీసుకుంటారు. కానీ ఆత్మహత్య ఏ సమస్యకు పరిష్కారం కాదు, అది కేవలం బాధను అంతం చేస్తుంది తప్ప, సమస్యను కాదు అని శంకరపట్నం స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మహత్య ఆలోచనతో ఉన్న వారిని గుర్తించడం చాలా ముఖ్యం. ఎవరైనా ఒంటరిగా ఉంటున్నా, చావు గురించి మాట్లాడుతున్నా.. నిరాశగా, దుఃఖంగా ఉన్నా, లేదా ఆత్మహత్యకు సంబంధించిన వస్తువులను సమకూర్చుకుంటున్నా%ా% వెంటనే అప్రమత్తం కావాలి. కుటుంబ సభ్యులు వారిని ప్రేమగా పలకరించాలి, దగ్గరకు తీసుకోవాలి, మానసిక వైద్యులను సంప్రదించాలి. సరైన సమయంలో కౌన్సెలింగ్, మెడిటేషన్, మరియు కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలు లభిస్తే, ఎంతో మందిని కాపాడుకోవచ్చు.ఆత్మహత్యకు పాల్పడే వారిలో రెండు రకాలు ఉంటారు. కొంతమంది క్షణికావేశంలో ఈ నిర్ణయం తీసుకుంటారు. అలాంటి వారిని ఆ సమయంలో ఆపగలిగితే, తర్వాత వారు తమ నిర్ణయం పట్ల పశ్చాత్తాపపడతారు. ఇక రెండో రకం డిప్రెషన్ లేదా ఇతర మానసిక సమస్యలతో బాధపడేవారు. వీరిని ముందుగానే గుర్తించి, కౌన్సెలింగ్ లేదా సరైన మందుల ద్వారా రక్షించుకునే అవకాశం ఉంది. సమస్యలు ఉన్నప్పుడు మనమే పరిష్కారం కోసం ప్రయత్నించాలి. మానసికంగా, శారీరకంగా ధైర్యం తెచ్చుకొని, సమస్యను ఎలా అధిగమించాలో ఆలోచించాలి. సమస్యను పరిష్కరించడంపై దృష్టి పెట్టి జీవితాన్ని ముందుకు నడిపించాలి. ఆత్మహత్యలు ఏ వర్గానికో, ఏ వృత్తి వారికో పరిమితం కాదు. ధనికులు, పేదవారు, విద్యార్థులు, యువత ఇలా అందరిలోనూ ఈ ఆలోచన కనిపిస్తోంది. ముఖ్యంగా పిల్లలపై చదువుల ఒత్తిడి పెంచకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలి. యువతకు కూడా కౌన్సెలింగ్ ఇప్పిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాలి.

# బాసర ఆర్జీయూకేటీ అభివృద్ధికి చర్యలు: మంత్రి జూపల్లి





అమృత్ తెలంగాణ బాసర న్యూస్ : బాసర ట్రిపుల్ ఐటిని (ఆర్జీయూకేటీ) మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం బాసర పర్యటనలో భాగంగా మంత్రి క్యాంపస్‌ను సందర్శించి, సుమారు రూ. 1.7 కోట్ల విలువైన మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు. విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వాలన్నారు. భరతనాట్యం, కూచిపూడి, సంగీతం, సాహిత్యం వంటి విభాగాల్లోనూ విద్యార్థులు రాణించాలని పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటికి అవసరమైన నిధులు సమకూరుస్తామని తెలిపారు. విద్యార్థులకు సమస్యలకు సానుకూలంగా స్పందించిన మంత్రి, పరిష్కరించగలిగిన వాటిని వెంటనే చర్యలు తీసుకుంటానని, మిగతావి సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు.

సమస్యలు సహజం.. అధిగమించాలి.

నేటి యువత చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మంత్రి. జీవితంలో ఒడిదొడుకులు సహజమని, విఫలమైతే ఆగిపోవడం కాదు.. మళ్లీ లేచి నిలబడాలంటూ విద్యార్థులను ప్రేరేపించారు. మొబైల్ ఫోన్లలో మునిగితేలుతూ విలువైన సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. పండగలు, ఆటపాటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు. బాసర ట్రిపుల్ ఐటి సాంస్కృతిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 1 కోటి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులతో భోజనం చేసి, కొత్త యూని ఫామ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని విభాగాల్లోనూ నాణ్యమైన విద్య, వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు అగ్రగామి సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆస్ట్రానమీ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ఖగోళ పరిజ్ఞానం అందుతుంది.

## వరదల వల్ల నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం తప్పక చెల్లిస్తాం. మంత్రి జూపల్లి

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : సోన్ మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆస్ట్రానమీ ల్యాబ్ ను రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం సాయంత్రం సందర్శించారు. ల్యాబ్‌లో విద్యార్థులకు అంతరిక్షంపై అవగాహన కలిగించేలా ఏర్పాటు చేసిన పరికరాలు, నమూనాలను మంత్రి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశ్నలతో పరీక్షిస్తూ, వారు చూపిన పరిజ్ఞానాన్ని అభినందించారు. ఇలాంటి ల్యాబ్‌లు జిల్లాలో విద్యార్థుల శాస్త్రీయ దృష్టి విస్తరించడానికి తోడ్పడతాయని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఖగోళ శాస్త్రం వైపు ఆకర్షితులవుతారని మంత్రి అన్నారు. అనంతరం గ్రామ శివారులోని వరి, పత్తి పంట పొలాలను మంత్రి పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు నష్టం జరిగిన పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు.



రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బుధవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బాధితులకు తక్షణ పరిహారం అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. రైతుల పంటలు నష్టపోయిన ప్రతి ఎకరాకు పరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు, డ్రైనేజీలకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కడెం పరివాహక ప్రాంతంలో గల్లంతైన వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు అందజేసి, వారి కూతురికి గురుకుల విద్య, ఇందిరమ్మ ఇల్లు కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. జిల్లాలో మొత్తం 19,500 ఎకరాల పంట దెబ్బతిన్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ వివరించారు. పంచాయతీరాజ్ పరిధిలో 90 రోడ్లు, ఆర్ అండ్ బీ పరిధిలో 47 రోడ్లు దెబ్బతిన్నాయని, ఇప్పటికే తాత్కాలిక మరమ్మతులు జరిగాయని తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని చెప్పారు. మునిపల్లి గ్రామంలో వరదల్లో చిక్కుకున్న



మంత్రి జూపల్లి కృష్ణారావు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ నిర్మల్ జిల్లా అధికారులు

పశువుల కాపరిని రక్షించిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని మంత్రి ప్రశంసించి అభినందించారు. అనంతరం భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కృషిచేసిన అదనపు కలెక్టర్లు ఏఎస్పి, పోలీసు సిబ్బంది, పలువురు జిల్లా అధికారులకు మంత్రి మెమొంటోలు అందజేసి ప్రశంసించారు. ఈ సమావేశంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మా బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి జూపల్లి.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ సమీపంలోని చంద్రశేఖర్ ఫంక్షన్ హాల్ ప్రాంగణం బుధవారం సాయంత్రం ప్రభుత్వ పథకాల పండుగ వేదికగా మారింది. మంత్రి ఆధ్వర్యంలో వివిధ పథకాల లబ్ధిదారులకు అర్హత పత్రాలు, చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పేద ప్రజలందరినీ ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ వేగంగా సాగుతోందని, నిర్మల్ జిల్లాలో ఇప్పటివరకు 35,769 కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఇల్లు లేని పేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దశలవారీగా అర్హులందరికీ ఇండ్లు అందజేస్తామని మంత్రి అన్నారు. మహిళల ఆర్థిక సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించామని, మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ, వారికి పెద్దఎత్తున రుణాలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. రుణాల మంజూరు, వసూళ్లలో నిర్మల్ జిల్లా మహిళా సంఘాలు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని మంత్రి అభినందించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ మాట్లాడుతూ, పేదల కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల అమలులో కేంద్రం, రాష్ట్రం సమన్వయం అవసరమని సూచించారు. అధికార యంత్రాంగం ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో పథకాల అమలు సమర్థవంతంగా జరుగుతోందని, అధికారులు ఎల్లప్పుడూ లబ్ధిదారుల పక్షాన పని చేస్తున్నారని తెలిపారు. జిల్లా మహిళా సంఘాలు అన్ని రంగాల్లో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. పథకాల అమలుపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అధికారులకు మార్గదర్శకత్వం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, కొత్త రేషన్ కార్డులు, మహిళా సంఘాలకు రుణాల చెక్కులు అందజేశారు. అలాగే సూక్ష్మ హరిత ఆహారంపై పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు కలిసి సూక్ష్మ హరిత ఆహార కేంద్రాన్ని ప్రారంభించారు.

అనంతరం సేంద్రీయ పదార్థాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను రుచి చూశారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అనంతరం లబ్ధిదారునికి మంజూరైన సంచార చేపల విక్రయ వాహనాన్ని రిబ్బన్ కత్తిరించి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు.

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 10 జిల్లా కేంద్రంలోని మంచినీటి బావి సమీపంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి నివాళు లువర్పించారు

జీవన్ రెడ్డి మాట్లాడుతూ

ఆనాడు హైదరాబాద్ రాష్ట్రంలో నైజాం సర్కార్ రజాకర్ల నిరంకృషత్వాన్ని ఎదిరించి పోరాడినటువంటి వీర మహిళ చాకలి ఐలమ్మ నైజాం ప్రభుత్వంలో రజాకర్ల దాడులు అరాచకాలు ఒకవైపు ఉంటే వారికి అండగా నిలిచే భూస్వామ్య వర్గాలు వారు కూడా సమాజంలోని నిరుపేద వర్గాలు దళితులు బలహీన వర్గాలు అల్ప సంఖ్య వర్గాలు అందరిపై దాడులు చేసే అటువంటి వారనీ భూస్వాముల చేతిలో ఉండే అటువంటి వేలాది ఎకరాలు సాగు చేసేది నిరుపేద వర్గాలైనా ఆ భూమిపై ఆధిపత్యం భూస్వామ్య వర్గాలకు ఉండడంతోని చేసిన కష్టానికి కూలి కూడా గిట్టుబాటు అయ్యేది కాదనీ అటువంటి పరిస్థితులలో చాకలి ఐలమ్మ నిరుపేద వర్గాల పక్షాన అండగా నిలిచి ఎవరైతే చేస్తారో హక్కులు కల్పింప చేయబడాలి అనే నినాదం తోని భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేపట్టినటువంటి వీర వనిత చాకలి ఐలమ్మ అని చెప్పక తప్పదు అటువంటి రజకబిడ్డ చాకలి ఐలమ్మ ఈరోజు మన మధ్యలో లేకున్నప్పటికీ పోరాట స్ఫూర్తి తెలంగాణకు ఆనాటి





నివాళులు అర్పిస్తున్న జీవన్ రెడ్డి

నుండే వచ్చింది ఒకవైపు దేశ స్వాతంత్ర ఉద్యమం ఇంకోవైపు నైజాం వ్యతిరేక పోరాటం రజాకర్ల దాడులు ఎదిరించడం ఇవి అన్నింటిని మనం తట్టుకొని నెలతొక్కుకున్న తదుపరి తెలంగాణ ప్రాంతం హైదరాబాద్ రాష్ట్రం నుండి విడిపోయి ఆంధ్ర రాష్ట్రంలో విలీనం కావడంతోని ముందుగా ఉన్నటువంటి నైజాం ఆధిపత్యం పోయి మళ్లీ ఆంధ్ర ప్రాంత వాస్తవ్యుల ఆధిపత్యం వచ్చింది ఆంధ్ర ప్రాంత వాస్తవ్యులను తొల్లగొట్టుకునేతందుకు తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పాటు కాపాడాలి అని ఆలోచనతోని చాకలి ఐలమ్మ స్ఫూర్తితోని తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవడం ఇవాళ ఉద్యమం సఫలికృపమై యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చేటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ గారికి దక్కుతుందనీ అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని అయితే ఏర్పాటు చేసుకోకలిగాం తెలంగాణ రాష్ట్రంలో ఆశించిన ఫలాలు పొందడం దానికి అనుగుణంగా మరొక సామాజిక ఉద్యమాన్ని చేపట్టేటువంటి పరిస్థితి ఆసన్నమవుతుంది అని చెప్పక తప్పదు సమాజంలో ఉండేటువంటి నిరుపేద వర్గాలు దళితులు గిరిజనులకు రాజ్యాంగం రక్షణ హక్కులు కల్పింప చేయబడడం జరుగుతుందో అలాగే సమాజంలోని బలహీన వర్గాలకు బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా వారికి రిజర్వేషన్ ప్రత్యేకంగా కల్పించాలని అన్నారు.

# ఆయిల్ ఫామ్ మొదటి గెలల కోత సేకరణ కార్యక్రమానికి హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## ఆయిల్ ఫామ్ రైతులకు సబ్సిడీలో ట్రాక్టర్ అందజేయాలి




అమృత్ తెలంగాణ తలమడుగు మండల్ న్యూస్ : తలమడుగు మండలంలోని ఉండం గ్రామంలో జాదవ్ మహేష్ పొలంలో నాటిన ఆయిల్ ఫామ్ కోతకు వచ్చిన సందర్భంగా మొదటి గెలల కోత సేకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఆదిలాబాద్ జిల్లాలోనే మొదట కోతకు వచ్చిన ఉండం గ్రామ రైతు మహేష్ ను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభినందించారు. 38 నెలల తర్వాత ఈ కోత వచ్చిందని ఆయిల్ ఫామ్ పెట్టడానికి ముందుకు వచ్చిన మహేష్ మంచి లాభాలు చేకూరాలని అన్నారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల గురించి ఆలోచించి ఈయొక్క ఆయిల్ ఫామ్ పంట సాగులను ప్రారంభించారని అన్నారు.ఆయిల్ ఫామ్ వేస్తున్న రైతులకు సబ్సిడీలో ట్రాక్టర్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జోగన్ పల్లి గ్రామం లో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి ..




అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 10 కోరుట్ల రూరల్ జోగన్ పల్లి గ్రామం లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఆమె చేసిన గొప్ప త్యాగాలను పోరాడిన విషయాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దుంపల రాజనర్సయ్య బద్దం తిరుపతి రెడ్డి ఏలేటి మహిపాల్ రెడ్డి సంఘ పెద్ద మనుషులు మారంపల్లి శంకర్ అరిపెల్లి రాజేందర్ సంఘ సభ్యులు అందరూ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూసఫ్ నగర్ గ్రామం లో కాలువకు గండి ఇరిగేషన్ చేసిన అధికారులు ..

అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 10 కోరుట్ల రూరల్ యూసఫ్ నగర్ గ్రామ మహబూబ్ చెరువుకు వెళ్లే బంధం కాలువకు పడిన గండిని ఇరిగేషన్ అధికారులు ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్లు పరిశీలించారు. వారు దీనికి సంబంధించిన వివరాలు, ఫోటోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

(యూసఫ్ నగర్ గ్రామ మహబూబ్ చెరువు వర్షాకాలంలో కూడా నిండకుండా వెలవెలబోతుంది. పెద్ద ఒర్రె నుండి వచ్చే బంధం కాలువకు గండిపడటంతో నీరు వృధాగా వాగులోకి పోతోంది. దీనివల్ల చెరువు కింద ఉన్న పంటలకు నీరు సరిగా అందడం లేదని రైతులు, మత్స్యకారులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువ మరమ్మత్తు చేయించి చెరువు నింపాలని వారు కోరుతున్నారు..)



# ఆశలకు జీవం పోయండి: డా.హిప్నో పద్మా కమలాకర్

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఆత్మహత్యలు కాదు..ఆశలకు జీవం పోయండని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 10, బుధవారం లయన్స్ క్లబ్ 320ఎ, ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చిక్కడపల్లి సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ కాలేజీ హాస్టల్లో విద్యార్థినుల కోసం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. లియో చైర్ పర్సన్ జి.కృష్ణవేణి, క్లబ్ సెక్రటరీ జి.లక్ష్మీ, పిపిఎఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రఘు ఆధ్వర్యంలో "చదువు ఆత్మహత్యలు" అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు చదువు ఒత్తిడి, ఫలితాల భయం, కుటుంబ, సామాజిక అంచనాలు వంటి అంశాలను లోతుగా పరిశీలించారు. విజేతలకు బహుమతులను, వ్యక్తిత్వ వికాసం, కథలు పుస్తకాలు లియో చైర్ పర్సన్ జి.కృష్ణవేణి, క్లబ్ సెక్రటరీ జి.లక్ష్మీ, పిపిఎఐ తెలంగాణ అధ్యక్షుడు సాగర్ల రఘు, డా.హిప్నో పద్మా కమలాకర్ అందజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ..ఇతరులతో పోల్చుకుంటూ మిమ్మల్ని మీరు తక్కువగా చూడవద్దని సూచించారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 10: చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ఘన నివాళులు అర్పించిన వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ .ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా.యూత్ నాయకులు కోర రాజకుమార్,కోట మహేష్, రాకేష్,తదిరులను పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతివేడుకలు.





అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 10: చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మెట్ పల్లి మండలం బండలింగపూర్ గ్రామంలో ఐలమ్మ విగ్రహన్ని ఆవిష్కరించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో అణగారిన వర్గాల ఆత్మగౌరవం,ధైర్యం, పోరాటానికి ప్రతీకగా నిలిచిన విప్లవ నారి చాకలి ఐలమ్మ అని తెలిపారు.. భూస్వాముల అణచివేతకు ఎదురొడ్డి, రైతుల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన ఆమె వీరోచిత గాథ ఎప్పటికీ మరువలేనిదని. సమానత్వం,న్యాయం కోసం ఆడపిల్ల కూడా అణగరలేదని నిరూపించిన అరుదైన యోధురాలని. చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శమని. సమాజంలో సమానత్వం నెలకొల్పడం, బలహీన వర్గాల కోసం ఐలమ్మ పోరాటం మనకు ఎల్లప్పుడూ ప్రేరణనిస్తుంది అని అన్నారు.. చాకలి ఐలమ్మ ఆత్మస్ఫూర్తి తరతరాలకు వెలుగునిచ్చే జ్యోతి కావాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి,బండలింగాపూర్ గ్రామ విడిసి ప్రజలు,రజక సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గలీజు దందాలకు అడ్డగా మెట్ పల్లి.

### పేకాట తో బతుకులు రోడ్డుపాలవుతున్నాయి.
### గుట్కా కు అలవాటు పడి చెడుపోతున్న యువత
### పట్టించుకోని అధికారులు

అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 10: మెట్ పల్లి పట్టణ పరిధిలో నేరాలు తగ్గుముఖం పడుతున్న పేకాట,మట్కా,గుట్కా, బెట్టింగుల జోరు తగ్గడం లేదు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఉన్న కొందరు వీటికి బానిసలవుతున్నారు. పోలీసు ఉన్నతాధికారుల పటిష్టమైన నిఘా ప్రణాళిక లేకపోవడంతో మెట్ పల్లి డివిజన్ పరిధిలో ఇటువంటి కార్యకలాపాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ముఖ్యంగా పోలీసు ఉన్నతాధికారులు మెట్ పల్లి డివిజన్ పరిధిలో పేకాట,మట్కా,గుట్కా, బెట్టింగ్ లాంటి కార్యకలాపాలను నియంత్రించాలని ఆదేశాలు జారీ చేస్తున్నా వాటిని నియంత్రించాల్సిన కిందిస్థాయి సిబ్బంది పట్టించుకోకపోవడంతో అవి జోరందుకుంటున్నాయి. పట్టణ కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పేకాటకు ఏది సాటిరాదు అన్నట్లుగా నిర్వాహకులు దానిపై మొగ్గుచూపుతున్నారు. పేకాట ఆడే వారి కోసం గాలిస్తూ వారికి ఎర వేస్తున్నారు. గతంలో పేకాట ఆడేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లే ఔత్సాహికులు ప్రస్తుతం శివారు కాలనీల లో పాటు పట్టణం నడిబొడ్డున ఆడుతున్నారు.ఈ ఆటకు హద్దు అదుపు లేకపోవడంతో సామాన్య ప్రజలతో పాటు ప్రజలను కాపాడాల్సిన ప్రజా ప్రతినిధులు సైతం దీనిపై ఆసక్తి చూపుతున్నారు. సామాన్య ప్రజలతో ప్రజా ప్రతినిధులు పేకాట ఆడటం ఏమిటని ప్రజలు నవ్వుకునేలా చేస్తుంది వారి వైఖరి. గతంలో కూడా పేకాట ఆడుతూ ప్రజా ప్రతినిధులు దొరికిన ఘటనలు సైతం ఉన్నాయి. మెట్పల్లి పట్టణంలో ముఖ్యంగా హై ఫై ఇళ్లల్లో పేకాట జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కచ్చితమైన సమాచారం లేక పోలీసులు ఆ దిశగా అడుగులు వేయడానికి జంకుతున్నారు.


పట్టణ కేంద్రం లో జోరుగా గుట్కా మట్కా వ్యాపారాలు.

పట్టణ కేంద్రంలో పేకాట తో పాటు మట్కా,గుట్కా,జర్దా వ్యాపారాలు సైతం జోరుగా సాగుతున్నాయి.ఈ వ్యాపారాలను నమ్ముకున్న కొందరు తమ పలుకుబడిని ఉపయోగించి వ్యాపారాలు జరుపుతున్నట్లు సమాచారం.వీరికి రాజకీయ నేతల అండదండలు సైతం లేకపోలేదు.అడపాదడపా గుట్కా ,జర్దా,మట్కా నిర్వహిస్తున్న వారు పోలీసులకు దొరికిన కఠినమైన చర్యలు లేకపోవడంతో వారు ఇలా వెళ్లి అలా వస్తున్నారు. తిరిగి వారు పాత పాట పాడినట్లు గా ఈ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.గతంలో ఒకే వర్గానికి పరిమితమైన గుట్కా,జర్దా వ్యాపారాలు వర్గాలతో ప్రమేయం లేకుండా అన్ని వర్గాల వారు ఈ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. పోలీస్ లు నిరంతర ప్రయత్నం చేస్తూ ఉన్న పోలీస్ కన్ను కప్పి పేకాట నిర్వహిస్తున్న వారిపై గుట్కా,జర్దా వ్యాపారం చేస్తున్నవారిపై కఠినమైన కేసులు పెట్టకపోవడంతో వారు జైలు కి వెళ్లకుండా బెయిల్ పై బయటకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరైతే ఇటువంటి అక్రమ వ్యాపారాలు చేసేవారు, పేకాట నిర్వహించేవారు పోలీసులకు పట్టుబడితే వారిపై కఠినమైన 328 సెక్షన్ పెట్టాలని, పెట్టకపోవడంతో వారు వెంటనే బయటకు వస్తున్నారని ఇటువంటి వ్యాపారాలన్నీ చేస్తూ యువతను తప్పు దారుల్లో నడిపిస్తూ,సమాజానికి నష్టం కలిగిస్తున్నారు. పేకాట స్థావరాలు నిర్వహిస్తున్న వారిపై కఠినమైన సెక్షన్లు పెట్టి జైలుకు పంపి యువత చెడు మార్గం వైపు ప్రయాణించకుండా కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉందని నిర్వహిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి (cpget)లో 13వ ర్యాంక్ సాధించిన మొగిలిపేట విద్యార్థిని

మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 10, మల్లాపూర్ మండలం లో మొగిలిపేట గ్రామానికి చెందిన శ్రీ పెరంబుదూరి లక్మినరసింహ స్వామి కూతురు శ్రీనిత తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సీపీగెట్ , ప్రవేశపరీక్షలో రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంక్ సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది .

ఎలాంటి కోచింగ్ లేకపోయినా పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించింది.ప్రతి విద్యార్థి,విద్యార్థినిలు ఈ అమ్మాయిని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. శ్రీనిత తను ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని బంధువులు, గ్రామస్తులు ఆశీర్వదించారు



TG CPGET - 2025
DIRECTORATE OF ADMISSIONS :
OSMANIA UNIVERSITY, HYDERABAD

RANK CARD

| | | | |
|---|---|---|---|
| TG CPGET - 2025 Hall Ticket No. | : | 62086820354 | Community BC_D |
| Candidate's Name | : | SRIPERAMBUDURI SRINITHA | |
| Father's Name | : | SRIPERAMBUDURI LAXMINARASIMHA SWAMY | Date of Birth 21/05/2004 |
| Test Name | : | M.Sc. Chemistry | |
| Persons with Benchmark Disability (PH) | : | NO | |
| Marks Obtained | : | 45 | |
| Result | : | QUALIFIED | |
| Rank in Figure | : | 13 | |

## మూడవ రోజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

మాక్లూర్ : అమృత్ తెలంగాణ: మండలంలోని ముత్యం పల్లి, అమ్రాద్ గ్రామాల్లో ఉమెన్స్ కాలేజ్ కాంటేశ్వర్ నిజామాబాద్ వారు నిర్వహించే జాతీయ సేవా పథకం శీతాకాల శిబిరం మూడవ రోజు బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాలింటర్ యూనిట్ ఆద్వర్యంలో సన్ రైస్ ఆసుపత్రి ఆద్వర్యంలో ముత్యం పల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. అందులో ఎన్ఎస్ఎస్ వాలింటర్ పాల్గొని గ్రామ ప్రజలకు సేవలు చేశారు. రెండవ యూనిట్ వాలింటర్ వారు అమ్రాద్ గ్రామంలో స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి, గ్రామస్థులకు మొక్కలను అందజేసి, మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే. మాధవి, అర్. మమత, విద్యార్థులు పాల్గొన్నారు.


## చీర కట్టులో సిగ్గు పడుతూ డర్టీ బ్యూటీ



చిలసౌ.. హిట్.. డర్టీ హరి సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన ముద్దుగుమ్మ రుహాని శర్మ. ఇప్పటి వరకు ఈ అమ్మడు ఏ సినిమాలో కూడా స్కిన్ షో చేయలేదు. కొన్ని సినిమాల్లో కాస్త రొమాంటిక్ గా నటించినా కూడా ఈమె స్కిన్ షో విషయంలో దూరంగా ఉంటుందా అనిపించేలా ప్రతి సినిమాలో కూడా ఆమె ధరించిన కాస్ట్యూమ్స్ ఉన్నాయి. చిలసౌ పద్దతైన ఒక మధ్యతరగతి అమ్మాయి కనుక అందులో స్కిన్ షో కి స్కోప్ లేదు.. హిట్ లో కూడా అదే తరహా పాత్ర.. ఇక డర్టీ హరి సినిమాలో టైటిల్ డర్టీ గా ఉన్నా.. సినిమా మొత్తం డర్టీ గా ఉన్నా ఈమె పాత్ర మాత్రం చాలా నీట్ గా పద్దతిగా ఉంటుంది. కనుక రుహాని కి ఆ తరహా పాత్రలే ఎక్కువగా వస్తున్నాయి. అవకాశం ఇవ్వాలే కానీ... అవసరం రావాలే కానీ తాను స్కిన్ షో విషయంలో తక్కువేం కాదు అంటూ ఇటీవల ఇన్ స్టా లో షేర్ చేసిన ఫోటోలను చూస్తే అర్థం అవుతుంది. అందాల ముద్దుగుమ్మ స్కిన్ షో చేయడంతో పాటు ఇటీ చీర కట్టులో కూడా చాలా అందంగా ఉంటుంది అంటూ ఈ ఫోటో ను చూస్తుంటే అనిపిస్తుంది. కనిపించి కనిపించకుండా క్లీ వేజ్ షో చేస్తూ చీర కట్టు లో ఇలా ముసి ముసిగా నవ్వుతూ సిగ్గు పడుతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన రుహాని శర్మ ని చూస్తుంటే గుండె జారి గల్లంతవుతుంది అంటూ చాలా మంది అబ్బాయిలు ఇలాంటి అమ్మాయి పెళ్లాంగా వస్తే ఎంత బాగుంటుందని అనుకుంటున్నారట. ప్రస్తుతం మీట్ క్యూట్ అనే సినిమాలో నటిస్తున్న ఈమె అగ్ర అనే హిందీ సినిమాలో కూడా నటిస్తోంది.

## మనోహారి దెబ్బకు కంటికి కునుకు కరువే

బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. బాలీవుడ్ లో ఐటమ్ గాళ్ గా నర్తిస్తూనే కొన్ని ప్రధానపాత్రలు పోషిస్తూ తన ఉనికిని చాటుకుంటోంది. ఇక ఆల్ రౌండర్ డ్యాన్సింగ్ క్వీన్ గా బుల్లితెరను ఈ భామ ఏల్తోంది. డ్యాన్స్ రియాలిటీ షోలకు నోరా జడ్జిగా వ్యవహరిస్తూ వేదికను హీటెక్కిస్తోంది. ఈ మొరాకో బ్యూటీ అందచందాలు డ్యాన్సింగ్ ప్రతిభకు టీఆర్పీలు పరుగులు పెడుతున్నాయి. ఇక సోషల్ మీడియాల్లో నిరంతరం యువతరానికి కంటికి కునుకుపట్టనివ్వని ట్రీటివ్వడంలో నోరా మాస్టర్ డిగ్రీలెన్నో పూర్తి చేసింది. తాజా ఈవెంట్లో నోరా ఫతేహి తన హాటెస్ట్ కటౌట్ తో మెరుపులు మెరిపించింది. పసుపు రంగు బాడీ-ఫిట్టింగ్ గౌనులో ఒంపుసొంపుల యవ్వనాన్ని ప్రదర్శించింది అయితే దీనికి నెటిజనులు వెంటనే స్పందిస్తూ..సిలికాన్ సిలికాన్ అందాల వల! అంటూ ట్రోల్ చేస్తున్నారు. నోరా ఫతేహికి షో స్టాపర్ గా నిలవడం ఎలానో క్లారిటీగా తెలుసు . బోయ్స్ కంటికి కునుకుపట్టనివ్వని ట్రీటివ్వడం వెన్నతో పెట్టిన విద్య. ఇటీవల సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి థ్యాంక్స్ గాడ్ పాట 'మణికే...'లో మెరుపులు మెరిపించింది. ఈ జంట అద్భుతమైన కెమిస్ట్రీ మంటలు పుట్టించింది. నిన్న రాత్రి ఒక అవార్డ్ ఫంక్షన్ లో నోరా కనిపించిన తీరు మతులు చెడగొట్టింది. ఆరడుగుల ఆ కటౌట్ అగ్గి రాజేసింది. ప్రఖ్యాత బెస్ట్ డ్రెస్డ్ 2022 అవార్డులు ముంబైలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలో అందాల తారకలు మెరుపులు మెరిపించారు. అందరిలో నోర కేంద్రక ఆకర్షణగా నిలిచిందంటే అతిశయోక్తి కాదు. ఈషా గుప్తా- చిత్రాంగద సింగ్- అలయ ఎఫ్- రోహిత్ సరాఫ్- పూజా హెగ్డే- రియా చక్రవర్తి సహా అందగత్తెలు అత్యుత్తమ ఫ్యాషన్ తో అలరించారు. నోరా ఫతేహి పసుపు రంగు థై స్లిట్ దుస్తుల్లో అందాలను ఆరబోసింది. ఒంపుసొంపులను వడ్డించేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని విడిచిపెట్టని డిజైనర్ లుక్ తో మతులు చెదరగొట్టింది. ఝలక్ దిఖ్లా జా జడ్జి గా



ఈ సూపర్ లుక్ పై నెటిజన్లు భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. చాలామంది ఆమెను ఉర్ఫీ జావేద్తో పోల్చారు. వీడియోపై వ్యాఖ్యానిస్తూ ఒక నెటిజను ఇస్కీ భీ ఆదర్శ ఉర్ఫీ హై ఎల్జితా హై అని రాశారు. మరొకరు సుకేష్ చంద్రశేఖర్ వివాదంపై స్పందించి "జైల్ వాలే భయ్యా కా పైసా కహా హై" అని రాశారు. "ప్రతిచోటా సిలికాన్ సిలికాన్" అని మరొకరు వ్యాఖ్యానించారు. "సబ్ ఉర్ఫీ కె కడమో పే చల్ రహే హే.. చియా" అని ఒక వ్యాఖ్య మీనింగ్. "యే సబ్ సెలబ్రిటీ పాగల్ హెూ గై హై పైసే కె లియే కుచ్ భీ కరేంగి కుచ్ భీ పెహ్నేగీ సబ్ ఏక్ జైసీ బాలీవుడ్ మే" అని ఒక ట్రోలర్ వ్యాఖ్యానించాడు.

## సమంత ఫ్యాన్స్ ని ఊరించి ఉసూరుమనిపించారు

సమంత ప్రధాన పాత్రలో గుణశేఖర్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న శాకుంతలం సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సమంత అభిమానులు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరు కూడా శాకుంతలం సినిమా కోసం వెయిట్ చేస్తున్న సమయంలో విడుదల తేదీ పై క్లారిటీ ఇవ్వక పోడంతో దర్శక నిర్మాత గుణశేఖర్ పై తీవ్ర విమర్శలు వచ్చిన విషయం తెల్సిందే. షూటింగ్ పూర్తి అయ్యి చాలా నెలలు అవుతున్నా కూడా ఇంకా సినిమా విడుదల తేదీని ప్రకటించక పోవడం ఏంటీ.. అసలు సినిమా ఉందా.. ఔట్ పుట్ సరిగా రాలేదని వదిలేశారా అంటూ సమంత అభిమానులు రకరకాలుగా కామెంట్స్ చేశారు. ఫ్యాన్స్




ఒత్తిడి కారణమో లేదా మరేంటో కానీ సినిమా యొక్క విడుదల తేదీని ఇటీవలే గుణశేఖర్ టీమ్ ప్రకటించిన విషయం తెల్సిందే. నవంబర్ 4వ తారీకున సినిమాను విడుదల చేయబతోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన రావడంతో అభిమానులు సంతోషించారు. మరీ ఇంత తక్కువ గ్యాప్ తో విడుదల తేదీని ప్రకటిస్తారని అనుకోలేదు అంటూ గుణశేఖర్ కి కృతజ్ఞతలు కూడా చెప్పారు. సమంత అభిమానులు ఆనందంతో కౌంట్ డౌన్ కూడా మొదలు పెట్టారు. ఆ తేదీన రావాలనుకున్న ఇతర సినిమాలు వాయిదా పడ్డాయి.





## మృణాల్ హాట్ కంటెంట్ పెంచేస్తోందిగా..



దుల్కార్-మృణాల్ ఠాకూర్- రష్మిక మందన ప్రధాన తారాగణంగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన పీరియాడికల్ రొమాంటిక్ డ్రామా 'సీతారామం' ఆగస్ట్ 5న తెలుగు- తమిళం- మలయాళ భాషల్లో విడుదలై బాక్సాఫీస్ వద్ద పెద్ద సక్సెసైన సంగతి తెలిసిందే. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గదా సమర్పణలో ఈ చిత్రం హిందీలో సెప్టెంబర్ 2న సినిమా థియేటర్లలో విడుదలైంది. అక్కడా చక్కని ఆదరణ దక్కించుకుంది. హిందీ పరిశ్రమకు సుపరిచితురాలైన అందాల కథానాయిక మృణాల్ ఠాకూర్ తనవంతు ప్రచారం తో అభిమానులకు మరింత చేరువైంది. నేను దక్షిణాది సినిమాల్లో ఇంతకంటే మంచి అరంగేట్రాన్ని కోరుకోను.. నేను పొందుతున్న ప్రేమ అపురూపమైనదని మృణాల్ ఇంతకుముందే ఆనందం వ్యక్తం చేసింది. హను రాఘవపూడి దర్శకత్వం వహించిన ఈ పీరియాడికల్ రొమాంటిక్ డ్రామా కథాంశం ఆసక్తికరం. ఈ మూవీ కథ దేశభక్తి చుట్టూ తిరుగుతుంది. ఇందులో దుల్కార్ సల్మాన్ అందమైన హంక్ ఆర్మీ ఆఫీసర్ గా నటించాడు. ఈ సినిమాలో దుల్కర్.. మృణాల్ నటనకు ప్రశంసలు తతదక్కాయి. యుద్ధం సరిహద్దులు మతం కంటే మానవత్వమే ముఖ్యమన్న వాస్తవాన్ని హను తెరపై ఎంతో హృద్యంగా అందంగా చూపించారు. అన్ని వర్గాల ప్రేక్షకులకు ఈ సినిమా చేరువైంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com